క్లుప్తంగా

మహిళా బిల్లు ఆమోదం చరిత్రాత్మక విజయం



ర్యాలీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్, మహిళలు

చిక్కడపల్లి: పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించడంపై అమరవీరుల స్థూపం నుంచి నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మహిళాబిల్లును ఆమోదంపజేయడం చరిత్రాత్మక విజయమని, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ నగర యువనాయకులు ఎ.వినయ్‌కుమార్, డివిజన్ నుంచి అధికసంఖ్యలో మహిళానాయకులు ర్యాలీలో పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి



భోలక్‌పూర్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు

ముషీరాబాద్: ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు కీలకమైందని 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని బోలక్‌పూర్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం భోలక్‌పూర్ డివిజన్ రంగానగర్‌లో నిర్వహించిన ఓటర్ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన ఓటర నమోదు కార్డులను అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకులు చాంద్‌పాషా, కళ్యాణ్, జునేద్‌బాగ్దాదీ, మగ్బూల్, బాబూరావు, నవీన్ తదితరులున్నారు.

వినతిపత్రం అందజేత



ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ముషీరాబాద్: డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు గంటకు రూ.300ల చొప్పున కాకుండా ఏకీకృతమైన వేతనాన్ని 12 నెలలకు ఇచ్చేలా చూడాలని తెలంగాణ డిగ్రీ లెక్చరర్స్ ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చింతల కిషోర్‌కుమార్, ఉపాధ్యక్షులు జె.నాగేశ్వర్‌రావులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని 132 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గత 10 ఏళ్ల నుంచి 1940 మంది గెస్ట్ లెక్చరర్లు విధులు నిర్వహిస్తున్నారన్నారు. నెలకు 72 క్లాసుల రూ.28,080 ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరుణాకర్, జె.సంతోష్, బండి శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రావు, శేఖర్, సతీష్ తదితరులున్నారు.

నేడు ఉద్యమనేతల రౌండ్‌టేబుల్ సమావేశం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో నేడు (25న) టీఎస్ జాక్, ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం జరగనుంది. ఆదివారం ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో విద్యార్థి ఉద్యమనేతలు అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. నేడు (25న) ఆర్ట్స్ కాలేజీ పొలిటికల్ సైన్స్ డిపార్టుమెంట్ సెమినార్ హాల్లో ఉదయం 10.30 లకు జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి పార్టీలకు అతీతంగా ఉద్యమ విద్యార్థులు హాజరు కావాలని టీఎస్ జాక్ జేఏసీ చైర్మన్ డాక్టర్ రుద్రవరం లింగస్వామి తెలిపారు. ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రతి పార్టీ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని విద్యార్థి నేతల డిక్లరేషన్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాదె వెంకట్, ఆర్ఎల్ మూర్తి, పూసల రమేష్, పాల్వాయి నగేష్, మంద్ల రవి, వెంకట్, దర్శన్, అశోక్‌నాయక్, అజయ్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో ముగిసిన వర్క్‌షాప్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో జరుగుతున్న అధ్యాపకుల వర్క్‌షాప్‌లో సినీ నటుడు కేవీ ప్రదీప్ పలు అంశాలపై ఉపన్యసించారు. ఆదివారం క్యాంపస్‌లోని సీఎఫ్ఆర్డీ (రౌండ్ బిల్డింగ్)లో మూడు రో జులుగా జరుగుతున్న వర్క్‌షాప్ ముగిసింది. ముగి ంపు కార్యక్రమానికి సీఎఫ్ఆర్డీ డైరెక్టర్ బూర్గుల సందీప్త అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ప్రదీప్ హాజరై మాట్లాడారు. అనంతరం వర్క్‌షాప్‌కు హాజరైన అధ్యాపకులకు సర్టిఫికెట్లు అందజేశారు.

ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి



మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అంబర్‌పేట మండల్ రికగ్నైజ్డ్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సీ టాపర్స్– 2023, ఉపాధ్యాయులను కేంద్ర మంత్రి సన్మానించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందిందన్నారు. అనేక ప్రైవేటు విద్యసంస్థలు కూడా పేద, మధ్యతరగతి విద్యార్థులకు సేవలందిస్తూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తుందన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు సేవాభావంతో విద్యను అందించాలని కోరారు. ప్రైవేటు విద్యాసంస్థల సమస్యల పరిష్కారానికి హైలెవల్ కమిటీని వేసి వాటిని పరిష్కరించాలని కోరారు. విద్య పవిత్రమైందని ఉపాధ్యాయ వృత్తిని ఎన్నుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. అన్నిరకాలుగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ.. ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనన్నారు. తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణమవుతుందని తెలిపారు. రూ.750 కోట్లతో నూతన రైల్వేకు శ్రీకారం చుడుతున్నామన్నారు. కార్పొరేటర్లు అమృత, పద్మ, స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి శోభారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్, శ్రీకాంత్‌రెడ్డి, కె.రవికుమార్ తదితరులున్నారు.

స్పౌజ్ బదిలీల్లో గందరగోళం సృష్టించొద్దు..

కాచిగూడ: ప్రస్తుత బదిలీల్లో ఉపాధ్యాయ స్పౌజ్ పాయింట్స్, స్పౌజ్ అప్షన్స్ పెట్టుకునే విషయంలో చాలా గందరగోళం సృష్టిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర స్పౌజ్ ఫోరం అధ్యక్షుడు వివేక్ అదివారం ఓ ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. జీవోలో 'నియర్ టూ అండ్ టువర్డ్స్ నియరర్ ప్లేసెస్ ఆఫ్ ది స్పౌజ్'అని చాలా స్పష్టంగా ఉందన్నారు. కొన్ని జిల్లాలో స్పౌజ్ మండలంలోని పాఠశాలను తప్పనిసరిగా ఆప్షన్ ఇవ్వాలని, ఇద్దరూ లాంగ్ స్టాండింగ్‌లో ఉన్నప్పటికీ ట్రాన్స్‌ఫర్ అప్లికేషన్‌లో మెన్షన్ చేసిన స్పౌజ్ మండల్ స్కూల్స్‌నే మొదట ఆప్షన్‌గా పెట్టుకోవాలన్నారు. అనవసర రాద్ధాంతం చేస్తూ.. స్పౌజ్ వారిని మానసికంగా ఇబ్బంది పెట్టేలా ప్రవర్తించిన వారి గురించి న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు.

ఐక్యరాజ్యసమితి సుస్థిర లక్ష్యాలపై అవగాహన



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పారా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

ముషీరాబాద్: ఐక్యరాజ్య సమితి సూచించిన 17 సుస్థిర లక్ష్యాలను పారా స్వచ్ఛంద సంస్థ తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో బాలలను భాగస్వాములను చేస్తూ.. లక్ష్యాలను సాధించేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని హ్యూమన్‌రైట్స్ క్లబ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు మహాలక్ష్మి అన్నారు. ఆదివారం పీపుల్స్ యాక్షన్ ఫర్ రూరల్ అవేకినింగ్ (పారా) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల 8వ వార్షికోత్సవం సందర్భంగా కవాడిగూడ డివిజన్‌లోని ముగ్గుబస్తీ, సింగాడికుంట, లోయర్ ట్యాంక్‌బండ్ ప్రాంతాల్లో వివిధ పాఠశాల విద్యార్థులతో కలిసి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ర్యాలీ నిర్వహించారు. 2030 లోగా లక్ష్యాలను పూర్తిచేయాలని ముద్రించిన పోస్టర్‌ను ఆమె పారా స్వచ్ఛంద సంస్థ జిల్లా కో–ఆర్డినేటర్ పానుగంటి మహేష్, ప్రధాన కార్యదర్శి సాధిమాబేగంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి మాట్లాడుతూ.. ఐక్యరాజ్య సమితి 2015లో ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి జరగాలన్నారు.

- 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ఏర్పరుచుకుని ఆ లక్ష్యాలను 15 ఏళ్లలోపు సాధించేలా ప్రయాణిస్తున్నాయన్నారు.
- ప్రధాని నరేంద్ర మోదీ ఐక్యరాజ్య సమితి ఒప్పందంలో సంతకం చేసి మనదేశాన్ని కూడా భాగస్వామ్యం చేశారన్నారు. 6 లక్ష్యాలపై తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ.. గత 8ఏళ్లుగా పారా స్వచ్ఛంద సంస్థ కృషి చేస్తుందన్నారు.
- పేదరిక నిర్మూలన, ఆకలిచావులు, అందరికి విద్య, వైద్యం, లింగబేధం లేకుండా సమాజ నిర్మాణం, అందరికీ తాగునీరు అందించడం, ప్రపంచ శాంతి, భాగస్వామ్యం అంశాలపై పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. సంస్థ కోశాధికారి మురారి, సభ్యులు ప్రవీణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాస్వామిక పద్ధతిలో ఉద్యమిస్తున్నాం



మానవ హక్కుల వేదిక సమావేశంలో మాట్లాడుతున్న పాపారావు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: 25 ఏళ్లుగా అన్ని రకాల హక్కుల ఉల్లంఘనపై ప్రజాస్వామిక పద్ధతిలో ఉద్యమిస్తున్నామని ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు పాపారావు అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మానవ హక్కుల వేదిక హైదరాబాద్‌శాఖ 25 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో మానవ హక్కులు హరించబడుతున్నాయన్నాయని ఆరోపించారు. ప్రముఖ మానవ హక్కుల ఉద్యమనేత బాలగోపాల్ నాయకత్వంలో మానవ హక్కుల వేదిక స్థాపించబడిందన్నారు. దేశం, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల్లో హక్కుల ఉద్యమం బలపడేందుకు కృషి చేయాలన్నారు. మానవ హక్కుల వేదిక హైదరాబాద్ అధ్యక్షులు బాలరాజు, నగర ప్రధాన కార్యదర్శి సంజీవ్, కార్యదర్శి రోహిత్, ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డాక్టర్ నర్సింహ్మారెడ్డి, ఏపీ, తెలంగాణ కన్వీనర్ ఎస్.జీవన్‌కుమార్ తదితరులున్నారు.

పుస్తకావిష్కరణలు



కబోది చేపల కబుర్లు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శివారెడ్డి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: విప్లవోద్యమంలోని 52 మంది అజ్ఞాత మహిళలు రచించిన 282 కథల సంపుటి 'వీయ్యుక్కా' పుస్తకాన్ని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రముఖ రచయిత డాక్టర్ విజయభారతీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం ఆమె మాట్లాడుతూ.. గత నాలుగు దశాబ్దాల విప్లవోద్యమంలో అనేక మంది విప్లవకారులు చాలా సాహిత్యాన్ని సృష్టించారన్నారు. గోండి భాషలో వీయ్యుక్కా అంటే వేగు చుక్క అని అన్నారు. సమాజంలోని అన్ని రకాల మానవసంబంధాలు పెను మార్పులకు గురవుతున్నప్పుడు జరిగే ఘర్షణలకు సంబంధించిన కథలను రాశారన్నారు. పి.వరలక్ష్మి, రచయితలు కళ్యాణి కుంజ, ప్రొఫెసర్లు సునితారాణి, కాత్యాయని విద్యహే, తాయమ్మ కరుణ, అనురాధా తదితరులున్నారు.

- ప్రముఖ రచయిత తెలుగు వెంకటేష్ రచించిన 4వ కవిత సంపుటి 'కబోది చేపల కబుర్లు' పుస్తకాన్ని ఆదివారం రాత్రి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ రచయిత, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత శివారెడ్డి మాట్లాడుతూ.. సమాజాన్ని కదిలించే ఇలాంటి పుస్తకాలు మరిన్ని రావాలని ఆకాంక్షించారు. రచయితలు ప్రసాదమూర్తి, సత్యశ్రీనివాస్, కవి యాకూబ్, మేర్సిమార్గరేట్ తదితరులున్నారు.



వీయ్యుక్కా పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ విజయలక్ష్మి

క్యాటరింగ్‌తో డ్రైనేజీ అస్తవ్యస్తం

ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్ విద్యానగర్‌లోని 7వ వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన షణ్ముక క్యాటరింగ్‌తో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా తయారైందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్యాటరింగ్‌లో నిత్యం వండిన తరువాత వ్యర్థ పదార్థాలను డ్రైనేజీల్లో వేయడంతో పాటు నూనెతో తయారుచేసిన వస్తువుల వల్ల జిడ్డుగా తయారై నిత్యం డ్రైనేజీ జామ్ అవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మజీద్‌లైన్ నుంచి మార్క్స్‌భవన్, రాంనగర్ నాలా వరకు రోడ్డుకు ఇరువైపుల పదుల సంఖ్యలో అపార్ట్‌మెంట్‌లు ఉన్నాయని గతంలో డ్రైనేజీజామ్ కాకుండా మురుగు సజావుగా వెళ్లేదన్నారు. ప్రస్తుతం క్యాటరింగ్‌తో తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇటీవల గ్యాస్ సిలిండర్‌కు మంటలు అంటుకుని పెనుప్రమాదం తప్పిందన్నారు. జనావాసాల మధ్య ఈ క్యాటరింగ్ ఏర్పాటు చేయటాన్ని వారు ప్రశ్నిస్తున్నారు. దీనిపై జలమండలి అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని లేదంటే ఆందోళన నిర్వహిస్తామన్నారు.

నియామకం

ముషీరాబాద్: ముషీరాబాద్ డివిజన్ కాంగ్రెస్ మహిళా కమిటీ అధ్యక్షురాలుగా కృష్ణవేణి నియమితులయ్యారు. ఆదివారం ఆమెకు నియామకపత్రాన్ని సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షురాలు కవిత అందజేశారు. డివిజన్ ఉపాధ్యక్షురాలిగా స్వరూప, ప్రధాన కార్యదర్శిగా ఎలిజబెత్, కార్యదర్శిగా లలితాయాదవ్, సంయుక్త కార్యదర్శిగా మహేశ్వరి, కార్యనిర్వాహక కార్యదర్శిగా హేమలతలను నియమితులయ్యారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి పదవీబాధ్యతలు అప్పగించిన టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్, సికింద్రాబాద్ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు పట్నం నాగభూషణంగౌడ్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళీమోజెస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



గంగమ్మ ఒడికి గణపయ్య

స్వామివారి లడ్డూ, కండువా వేలం



దాండియాతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

నల్లకుంట: స్థానిక గ్రీన్‌రిచ్ రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన గణనాథుడు వారం రోజులపాటు భక్తులచే పూజలందుకుని ఆదివారం నిమజ్జనానికి సాగర తీరానికి బయలుదేరారు. ఈ సందర్భంగా ఉదయం గణనాథుడికి విశేష పూజలు చేశారు. అనంతరం స్వామివారి కండువా, పంచ, లడ్డూ ప్రసాదాన్ని వేలం వేయగా.. రూ. 21,116లకు అనుదివ్య, రూ. 2,516 వెంకటేశ్వర్‌రెడ్డి కండువా దక్కించుకోగా.. సోమేశ్వర్ స్వామి వారి పంచ రూ. 5,116లకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వేలంపాటలో స్వామివారి ప్రసాదాలు దక్కించుకున్న వారిని శాలువాతో సన్మానించారు. డాండీయా నృత్యాలు ఆకట్టుకున్నాయి. శనివారం సాయంత్రం వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. గ్రీన్‌రిచ్ రెసిడెన్సీ ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పాలకుల కుట్రల నుంచి యువత బయటపడాలి



మాట్లాడుతున్న మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి

ముషీరాబాద్: బాధ్యతారాహిత్యాలను చేస్తున్న పాలకుల కుట్రల నుంచి యువత బయటపడాలని మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. ఆదివారం విద్యానగర్‌లోని మార్క్స్‌భవన్‌లో ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) గ్రేటర్ హైదరాబాద్ మొదటి మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి చెందిన దేశాల్లో విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తుంటే మన పాలకులు మద్యం ఏరులై పారిస్తున్నారని ఆరోపించారు. యువతే ఈ దేశానికి సంపద అని ఆ యువ వనరులను ఛిద్రం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశాల్లో ఉద్యోగభద్రత, వ్యూహ ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని శ్రీలంకలో తోటమాలి, వైస్ చాన్స్‌లర్ల జీవన ప్రమాణం ఒక్కటేనన్నారు. మనదేశంలో ప్రజలు, పాలకుల జీవన ప్రమాణాలను యువత గమనించాలని, సమాజ మార్పునకు కృషి చేయాలన్నారు. ప్రజాపంథా గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి అన్మేష్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.కాశీనాథ్, ఐఎఫ్‌టీయూ నగర అధ్యక్షురాలు ఎస్.ఎల్.పద్మ, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ప్రదీప్‌లు ప్రసంగించారు. బి.కృష్ణ, ఎం.రవికుమార్, కిరణ్, బి.శ్రీనివాస్, బీమేష్, రాజు, మల్లేష్, ఎల్లప్ప, కార్తీక్, బాలు, ప్రకాష్ తదితరులున్నారు.

సొసైటీ బ్యాంకు వార్షికోత్సవం



బ్యాంక్ వార్షికోత్సవంలో పాల్గొన్న సొసైటీ చైర్మన్ ప్రశాంత్

నల్లకుంట: ఖాతాదారులను ప్రోత్సహించేందుకు వివిధ ప్రోత్సాహకాలను అందిస్తున్నామని విశ్వభారతి సొసైటీ చైర్మన్ ప్రశాంత్ చెప్పారు. ఆదివారం నల్లకుంట శివంరోడ్డు ఎన్‌సీసీ చౌరస్తా సమీపంలోని ఓ హోటల్‌లో విశ్వభారతి బ్యాంక్ సొసైటీ 12వ వార్షికోత్సవం జరిగింది. దీనికి హాజరైన సొసైటీ చైర్మన్ ప్రశాంత్ మాట్లాడారు. ప్రోత్సాహకాల పథకం కేవలం ఒకనెల రోజులు మాత్రమే అమలులో ఉంటుందన్నారు. తమ బ్యాంక్‌లో పెట్టుబడులు పెట్టిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ సీఈఓ కె.దయంత్ వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. డైరెక్టర్లు రఘునందన్‌గౌడ్, కిషన్‌రావు, శంకరాచారి, జగదీశ్వర్, గుర్వారెడ్డి, సురేష్‌రెడ్డి, ప్రభాకర్‌రావు, లక్ష్మీకాంతరెడ్డి, రమాదేవి, ప్రభావతి, రజని పాల్గొన్నారు.

బొజ్జగణపయ్యకు విశేష పూజలు

అంబర్‌పేట్/ ముషీరాబాద్ జోన్ పరిధిలో బొజ్జగణపయ్యకు విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం పలుచోట్ల భక్తులు అన్నదానాలు, వివిధ రకాల మిఠాయిలు స్వామివారికి నైవేద్యం సమర్పించి, గణేష్ మండపాల్లో ఆట,పాటలు, నృత్యాలతో గణపతి నవరాత్రులను సందడిగా నిర్వహించుకున్నారు.

– అంబర్‌పేట్/ ముషీరాబాద్ బృందం



దోమలగూడలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠాగోపాల్



దీపకళ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్, కార్పొరేటర్ రచనశ్రీ



రాహుల్, సత్యనారాయణశర్మ తదితరులు



గాంధీనగర్‌లో ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్‌తో కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్



నెహ్రూనగర్‌లో ఎమ్మెల్యే కాలేరు సతీమణి పద్మ



చెప్పల్‌బజార్‌లో బీఆర్‌ఎస్ నాయకులు కె.సదానంద్, నాగేందర్



రాంనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, నేత శ్రీనివాస్



బాపునగర్‌లో బీజేపీ సెంట్రల్ జిల్లా అధికార ప్రతినిధి అజయ్‌కుమార్



అంబర్‌పేట డివిజన్‌లో గణేష్ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిరెడ్డి



చిక్కడపల్లిలో పూజలు చేస్తున్న పార్థసారధి



అంబర్‌పేట సాయిదీప్ అపార్ట్‌మెంట్‌లో..



గోల్నాక ఖాదీర్‌బాగ్‌లో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు



పాలమూరు బస్తీలో పూజలు చేస్తున్న గుండగోని భరత్‌గౌడ్



తురబ్‌నగర్‌లో..